# మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీ గెలుపు తథ్యం..

**- బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ - దేవరకద్రలో బిజేపి అసెంబ్లి ప్రభాస్‌యోజన సమావేశం**

**దేవరకద్ర, మార్చి 04 ప్రభాతవార్త:** మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీ గెలుపు తథ్యమని బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికే అరుణ అన్నారు. దేవరకద్రలోని పార్టీ రాష్ట్ర నాయకుడు డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి ఇంట్లో సోమవారం బిజేపి అసెంబ్లి ప్రభాస్‌యోజన సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికే అరుణ ప్రసంగించారు. బిజేపితోనే సుస్థిరపాలన సాధ్యం మవుతుందన్నారు. రాబోయే మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో దాదాపు లక్ష ఓట్లతో బిజేపి విజయదుందిబి మోగిస్తుం దన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. అలాగే పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బంగారుశృతి, పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, యజ్ఞభూపాల్‌రెడ్డి, అసెంబ్లి ప్రభారి ప్రతాప్, అసెంబ్లి కన్వీనర్ రమేశ్, రాజగోపాల్, కృష్ణంరాజు, వాకిటి రాజు, చంటి, అంజి, వీరేశ్‌లతో పాటు పార్టీ రాష్ట్ర ఉపాది అధికారులు, జిల్లా పదాదికారులు, మండల పదాదికారులు, ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న డికె అరుణ

# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగులాంబ గద్వాల/నారాయణపేట

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి..

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 04 ప్రభాతవార్త:** ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల ద్వారా 16 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యా దులను పరిశీలించి ఆయా శాఖల అధికారులకు అందజేశా రు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ యొక్క సమస్యల పరిష్కారానికి మన మీద నమ్మకంతో ఎంతో దూరం నుంచి వచ్చి ఫిర్యాదులు చేస్తారని, వారి నమ్మ కాన్ని వమ్ము చేయకుండా సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని సూచిం చారు. నేడు వచ్చిన 16 ఫిర్యాదుల్లో 15 ఫిర్యాదులు భూ సమస్యలపై వచ్చినవే కాగా, ఒకటి విద్య శాఖ ఫిర్యాదులు ప్రజల నుంచి అందినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్, రెవెన్యూ కలెక్టర్ సీతారామారావు, డీఆర్‌డీఓ పీడీ చిన్న ఓబులేష్, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, ఆయా శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.



రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి**

**మహబూబ్‌నగర్ ఎంపి సీటు గెలుస్తాం : బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్**

**జడ్చర్ల, మార్చి 04 ప్రభాతవార్త :** గత పదేళ్లలో కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రతి పథకాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి పిలుపునిచ్చారు. జడ్చర్లలో అసెంబ్లీ ప్రవాస్ యోజన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై ప్రసంగించారు. పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఓటరును కలిసి వారికి ప్రధాని నరేంద్రమోడీ పథకాలు బూత్ అధ్యక్షుల ద్వారా వివరించే బాధ్యత శక్తి కేంద్ర ఇంఛార్జిలు తీసుకొని వ్యవహరించాలన్నారు. రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ మాట్లాడుతూ ఈసారి నరేంద్రమోడీకి ఓటు వేసేందుకు ప్రజలు సముఖంగా ఉన్నారని తెలిపారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, బాల త్రిపుర సుందరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు అసెంబ్లీ కన్వీనర్ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బంగారు శృతి

## సీఎం సభను విజయవంతం చేయాలి..

**- రెండు పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధిస్తాం**

**- కాంగ్రెస్ గెలవకుండా బీజేపీకి ఓట్లేసేలా బీఆర్ఎస్ కుట్ర**

**- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 4, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో బుధవారం జరిగే ప్రజాదీవెన సభకు సీఎం రేవం త్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని సభకు వేలాదిగా కార్యకర్తలు నాయకులు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు. జడ్చర్ల పరిధిలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం సొంత జిల్లా కావడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డిని ఇప్పటికే ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎలాగో గెలిచేది లేదని, బీఆర్ఎస్ నాయకులు లోపల బీజేపీకి ఓటేయాలని కొత్త నాటకానికి తెరతీశారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అదే పనిలో ఉన్నారని, కానీ గెలిచేది కాంగ్రెస్ అభ్యర్థులే అని బీఆర్ఎస్‌ను ప్రజలు ఇంక నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అంతకముందు జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దీవెన సభ పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



# నెత్తురోడిన.. రహదారి..!









ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తులు

**కొత్తకోట మార్చి 4 ప్రభాతవార్త :** అతివేగం, నిద్రమత్తులో వాహనం నడపడం ద్వారా ఐదుగురిని బలి తీసుకుంది. దీనితో జాతీయ రహదారి నెత్తురుతో ఎరుపెక్కింది. కొత్తకోట టెక్కలయ్య దర్గా సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం అర్ధరాత్రి ఈ దుర్ఘటన జరిగింది. సోమవారం వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కేంద్రానికి సమీపంలో 44వ జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మారణం చెందగా మరో ఏడు మందికి గాయాలు అయ్యాయి. అందుకు సంబంధించిన వివరాలు కర్ణాటక రాష్ట్రంలోని బల్లారి జిల్లా బసవన్న కుంట గ్రామానికి చెందిన ఆలీ కుటుంబ సభ్యులు మొత్తం 12 మంది కెఎ34పి7323 గల ఎర్టిగా కార్ వాహనంలో హైదారాబాద్‌కు యలుదేరారు. మార్గమధ్యంలో అందాజ తెల్లవారుజామున రెండున్నర గంటల సమయంలో కొత్తకోట బైపాస్ సమీపంలో టెక్కలయ్య దర్గా వద్ద డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి చెట్టుకు గుద్దుకొనగా అందులో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందినారు. మిగతవారు గాయపడ్డారు. ఈ సంఘటనలో ఫాతిమాబి (85)అబ్దుల్ రహమాన్(65), బస్రు(2), మర్యాబి,(5), వసిత రఫిల్ (7) నెలల పాప అక్కడికక్కడే మృతి చెందారు. కాగా షాజాహాన్ బేగం, అబిబ్ హసన్, హూస్సేన్ అని, ఖురిమున్నిస, షఫీ వాహనం నడుపుతున్న ఆలీకి తీవ్రగాయాలు కాగా మరొకరు ప్రమాదం నుండి బయటపడ్డారు. సమాచారం అందుకున్న కొత్తకోట పోలీస్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితులు విషమంగా ఉండడంతో మెరుగైనా వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పెళ్లిచూపులు సోమవారం హైదారాబాద్‌లో జరగవలసి ఉండడంతో వారు తమ యొక్క వాహనంలో బయలుదేరి మార్గమధ్యంలో ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ రక్షత కె మూర్తి ఐపీఎస్ అన్ని కోణాలలో ప్రమాద సంఘటనకు గల కారణాలను సంఘటన స్థలానిక పెళ్లి డిఎస్పీ సీఐలతో కలిసి విచారించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్న డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రతి ఒక్కరు డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ఇప్పటికే పోలీసులు తగు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

**ఐదుగురు అక్కడిక్కడే మృతి**

**అతివేగం, నిద్రమత్తే ఐదుగురిని బలి తీసుకుంది**

**కొత్తకోట జాతీయ రహదారిపై అర్ధరాత్రి ఘటన**

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ**



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

# సిఎంకు ఘనస్వాగతం పలుకుదాం..

**ముఖ్యమంత్రిగా పాలమూరు బిడ్డగా తొలిసారి జిల్లాకు**

**సీఎం ఆధ్వర్యంలో ఉమ్మడి**

**జిల్లాను రాష్ట్రంలోనే ముందుంచుతాం**

**గత పదేళ్లలో పాలమూరుకు అన్యాయం**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 04 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘనమైన స్వాగతం పలుకుదామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తొలిసారిగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి ఈనెల 6న సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక ఎంవిఎస్ కళాశాల మైదానంలో జరిగే ప్రజా దీవెన సభలో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రిగా మన జిల్లా బిడ్డ ఉండడం ఈ జిల్లాకు ఎంతో గర్వకారణమని అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ అభివృద్ధికి ఆయన కృత నిశ్చయంతో ఉన్నారని, అన్ని రంగాలలో మహబూబ్‌నగర్‌ను విశేషంగా అభివృద్ధి చేస్తారని ఆయన తెలిపారు. కెసిఆర్ వారి కుటుంబం గత పది సంవత్సరాలుగా చేసిన దోపిడితో తెలంగాణ తెలుకోలేకపోతుందని, వారు ఏ ఒక్క వ్యవస్థను వదిలిపెట్టకుండా విధ్వంసం చేశారని ఆయన మండిపడ్డారు. అదే విషయాన్ని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి శ్వేతపత్రం ప్రవేశపెట్టి బిఆర్ఎస్ వారి నగ్నత్వం బహిర్గతం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడానికి సహచర క్యాబినెట్ మంత్రులతో చర్చించి అన్ని పథకాలను అమలు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను ఎన్నికల సందర్భంగా ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చడానికి ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తగు విధంగా కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే కొడంగల్ నియోజకవర్గంలో పలు విద్యా సంస్థలకు ఈ మధ్యనే కోస్గిలో అంకురార్పణ చేయడం జరిగిందని చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా భౌగోళికంగా మాత్రమే వేరు పడ్డదని, మానసికంగా పద్నాలుగు నియోజకవర్గాలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లానే అని ఆయన స్పష్టం చేశారు. పాలమూరు విశ్వవిద్యాలయానికి వందకోట్ల రూపా నిధులు రావడానికి ముఖ్యమంత్రి కృషి ఎంతో ఉందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో పాలమూరు పటం ప్రపంచ విద్యాపటంలో ప్రధానంగా నిలవాలనే సంకల్పం ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలుగా మాకు, ఈ జిల్లా బిడ్డగా రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉందని అతి త్వరలో ఆ కల సాకారం అవుతుందని ఆయన తెలిపారు. కెసిఆర్ స్వార్థంతో, కాంట్రాక్టర్ల కక్కుర్తితో పన్నెండు వేల కోట్లతో పూర్తి కావాల్సి న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట ముప్పై శాతం పనులు కూడా పూర్తి కాకుండా రేటుపెంచి ఎనభైశాతం పనులు పూర్తయినవని అబద్ధాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. నెట్టెం, భీమా, కల్వకుర్తి లాంటి ప్రాజెక్టులన్నింటిని త్వరలో పూర్తి చేస్తామని బీడు పారిన పంట పొలాలకు నీటిని అందించి ఉమ్మడి మహబూబ్‌నగర్‌ను సస్యశ్యామలం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. 75 సంవత్సరాల తరువాత ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాంతానికి చెందిన మన మహబూబ్‌నగర్ బిడ్డ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకొని ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తూ మనకోసం మన మహబూబ్‌నగర్ అభివృద్ధిని కాంక్షించే మన మహబూబ్‌నగర్ బిడ్డ తొలిసారిగా జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ వ్యాప్తంగా ఉన్న యువత, సంఘ సంస్కర్తలు, విద్యావంతులు, మహిళలు, రేవంత్‌రెడ్డి మన ప్రియతమ ముఖ్యమంత్రికి అపురూపమైన, ఘనమైన స్వాగతం పలకాలని, అందుకోసం బహిరంగ సభకు స్వచ్ఛందంగా తరలి రావాలని నియోజకవర్గం ఎమ్మెల్యేగా కోరుతున్నానని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, ఐఎన్‌టియుసి రాములు యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, సిజె బెనహర్, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు అవేస్, సేవాదళ్ సభ్యులు వెంకటలక్ష్మి, జగదీష్ పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

## కాంగ్రెస్‌ది రైతు రాజ్యం..!

- **బీఆర్ఎస్ రాచరిక పాలనకు అంతం**
- **రూ.2లక్షల రుణమాఫీ అమలు చేస్తాం**
- **ముదిరాజ్, యాదవులకు కాంగ్రెస్ అండ**
- **పాలమూరు న్యాయ యాత్రలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి**
- **పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**



న్యాయయాత్రలో ప్రజలతో కలిసి నడుస్తున్న చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి4, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ రాజరిక పాలనను ప్రజలు అంతం చేశారని, కాంగ్రెస్ హయాంలో రైతులు సుభిక్షంగా ఉంటారని, రైతు రాజ్యం దిశగా అడుగులు వేస్తున్నామని సీడ బ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. పాలమూరు న్యాయ యాత్రలో భాగంగా ముందుగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మన్యంకొండ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్ర ప్రారంభించారు. పోతన్‌పల్లి, మాచన్‌పల్లి, హన్వాడ మండలంలోని వేపూర్, లింగన్నపల్లి, గొండ్యాల, మునిమోక్షంలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసి మాట్లాడారు. బీఆర్ఎస్ రాచరిక పాలనకు అంతం పలికి.. స్వేచ్ఛాయుత వాతావరణంలో నేడు ప్రజలు బతుకుతున్నారని పేర్కొన్నారు. వేపూర్ గ్రామాన్ని మండలం చేస్తా అని ఎమ్మెల్యే యెన్నం హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ వారి సమస్యలను క్షుణ్ణంగా - మిగతా4లో..

# కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలకు తెర పడేనా...?

**100 రోజులు కాకముందు నేనంటే నేను**

**తగ్గేదేలే అంటున్న ఇరు వర్గాల నాయకులు**

**వరుసగా విలేకరుల సమావేశాలు పెట్టుకుని**

**బాహటంగా విమర్శించుకుంటున్న**

**ఇరు వర్గాల నాయకులు**

**ఎన్నికల ముందు నుండి నేటి వరకు**

**రగులుతున్న రాజకీయాలు ?**

**అధికార పార్టిలో గ్రూపు రాజకీయాలతో**

**అభివృద్ధి జరుగుతుందా లేక పడకేస్తుందా.... ?**

**పార్టిలో చేరికలతో ముదురుతున్న గ్రూపు**

**రాజకీయాల పంచాయతీ .... ?**





నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాల అబ్జర్వర్ పివి మోహన్, మాజి ఎంపీ మల్లురవి సమక్షంలో మేఘారెడ్డి, చిన్నారెడ్డి వర్గాల నాయకుల మధ్య జరిగిన తోపులాట, మాటల యుద్ధం ( ఫైల్)

**వనపర్తి ప్రతినిధి, మార్చి 04, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కాంగ్రెస్ పార్టిలో సీనియర్ సిట్టింగ్ ఎమ్మెల్యే చిన్నారెడ్డి కాదని, పెద్దమండడి ఎంపీపీగా ఉన్న మేఘారెడ్డి పార్టిలోకి వచ్చి టికెట్ సాధించుకుని ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం అందరికి తెలిసిందే. అప్పటి బిఆర్ఎస్ ఎంపీపీ ప్రస్తుత ఎమ్మెల్యే మేఘారెడ్డి అనివార్యకారణాల వల్ల బిఆర్ఎస్ పార్టిని వీడి ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టిలోకి చేరారు. కాంగ్రెస్ పార్టిలోకి మేఘారెడ్డి చేరడంతో బలం పెరుగుతుందని చిన్నారెడ్డి ఆశించడం పలు సమావేశాలను నిర్వహించి ఒకే వేదికపై పార్టి నియోజకవర్గంలో విజయం సాధ్యమని ఖాయమని చెప్పుకున్నారు ఇలా చెప్పుకుంటున్న కొద్ది రోజుల తరువాత పార్టిలో ఉన్న కొంతమంది సీనియర్ నాయకులు చిన్నారెడ్డికి టికెట్ ఇస్తే నియోజకవర్గంలో పార్టి భూస్థాపితం అవుతుందని మాకొద్దు చిన్నారెడ్డి అంటూ శంషాబాద్‌లో, జిల్లా కేంద్రంలో పలు ఫంక్షన్ హాల్‌లో సమావేశాలను నిర్వహించుకుని గాంధీభవన్‌కు వెళ్లి పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. చిన్నారెడ్డికి టికెట్ వద్దు కొత్తవారు కావాలంటూ మొదలైన పంచాయతీ ఎంపీపీగా మేఘారెడ్డి సైతం పార్టిలోకి చేరడంతో రెండు వర్గాలుగా పునాదులు పడ్డాయి. అప్పటికే నియోజకవర్గంలో యువజన సంఘం అధ్యక్షుడిగా శివసేనారెడ్డి సైతం నాకే టికెట్ వస్తుందని తెర రావడంతో మూడు వర్గాలుగా చీలి పోయినప్పటికి శివసేనారెడ్డి తాను తప్పుకోగా మేఘారెడ్డి, చిన్నారెడ్డి వర్గాలుగా మారి పోయాయి. ఎన్నికల ముందు ఒక వర్గానికి తెలియకుండా మరొకవర్గం ఇలా వేర్వేరుగా పార్టిలో చేరికలను జోరుగా నిర్వహించుకున్నారు. గత సంవత్సరం ఆగస్టు 16వ తేదిన పార్టి నుండి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాల అబ్జర్వర్ పివి మోహన్, మాజి ఎంపీ మల్లురవి సమక్షంలో చిన్నారెడ్డి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టి యువజన సంఘం అధ్యక్షుడు శివసేనారెడ్డి, మేఘారెడ్డిలు అక్కడకు చేరుకోగా అప్పటికే వర్గాలుగా ఉండడంతో దాదాపు రెండు గంటల పాటు మాటల యుద్ధం , తోపులాట జరుగగా పెద్దలు సర్దిచెప్పడంతో పాటు సమస్యను సద్దుమనిగించారు. అధిష్టానం నుండి టికెట్ నాకే వస్తుందని చిన్నారెడ్డి వర్గం, మేఘారెడ్డికి టికెట్ వస్తుందని మేఘారెడ్డి వర్గాలు జోరుగా ప్రచారాలను జరుపుతున్నసమయంలో మొదటగా చిన్నారెడ్డికి - మిగతా2లో..


# వార్త విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకర్లు కావలెను.

**విలేకరులు కావాల్సిన ప్రాంతాలు**

**మహబూబ్‌నగర్ జిల్లా :**

జడ్చర్ల, మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్ ,హన్వాడ, గండీడ్, ముసాపేట

వనపర్తి అర్బన్, వనపర్తి క్రైం, మదరాపురం

**అర్హత :** ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

**ఇంటర్వ్యూ తేది:**

తేది: 05.03.2024 (మంగళవారం) ఉదయం 11 గం.కు జడ్చర్ల యూనిట్ కార్యాలయం నందు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.

సెల్: 9441615424

## డిడబ్ల్యుఓను సత్కరించిన బిజ్వార్ నరేష్‌గౌడ్

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 04 ప్రభాతవార్త :** నూతనంగా వచ్చిన మహిళా శిశు సంక్షేమశాఖ అండ్ వయోవృద్ధుల వికలాంగుల సంక్షేమ శాఖ డబ్ల్యుఓ నర్సింగరావును ఘనంగ సత్కరించారు. ఈ సందర్భంగా నగేష్‌గౌడ్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలోని పలు సమస్యలపై డిడబ్ల్యుఓ దృష్టికి తీసుకెళ్తూ అందులో భాగంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న దాదాపు 40 మ్యారేజ్ ఫండ్ దరఖాస్తులను పరిష్కరించాలని అదేవిధంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ప్రతి దివ్యాంగునికి మూడు చక్రాల మోటార్ వెహికల్స్ ఇవ్వాలని ఉపాధి కొరకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి రుణాలను పెంచాలని ఆ రుణాలు ప్రతి దివ్యాంగునికి అందేలా చూడాలని అదే విధంగా బ్యాక్‌లాగ్ పోస్టులను మన జిల్లాలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను దివ్యాంగుల ద్వారా భరీనత చేయాలని పది సమస్యలపై బిడబ్ల్యుఓ దృష్టికి తీసుకెళ్లారు.కార్యక్రమంలో చిట్యాల ఆంజనేయులు, ఉప్పు తిరుపతయ్య, రాఘవేంద్ర పాల్గొన్నారు.



## నిల్వ ఉన్న ఇసుకను ఇతర అభివృద్ధి పనులకు వాడాలి

**ఉప్పునుంతల,మార్చి 04 ప్రభాతవార్త :** మండలంలో ఆయా గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం కోసం ఇసుక అనుమతులు పొంది అవసరం కంటే అధికంగా ఇసుకను నిల్వ చేసుకున్నారని బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్త రవిందర్‌రావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా అక్రమ ఇసుక నిల్వలు ఖాళీ అవుతున్నాయని ఆయన అన్నారు. మండల పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కంటే అధిక మొత్తంలో ఇసుకను తరలించి డంపు చేసుకున్నారని ఆడంపులను సోమవారం ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవడం ఎంతవరకు సమం జసమని ఆయన ప్రశ్నించారు. లక్ష్మాపూర్ గ్రామంలో అనుమతి పొంది అధికంగా ఇసుకను నిల్వ చేశారని ఇసుకను ఇతర గ్రామాలలో అభివృద్ధి పనులకు ఉపయోగించాలని ఆయన కోరారు. ఇప్ప టికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ఇసుకను ప్రైవేట్ వ్యక్తులకు తరలిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం..



**ఉప్పునుంతల,మార్చి04 ప్రభాతవార్త :** అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్, శంకరనేత్రాలయం చెన్నైవారి ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నారు. అమ్రాబాద్ మండల పరిధిలోని మాచారం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంట్రాక్టర్, కొత్త యశోద ఫంక్షన్ హాల్ ప్రొప్రైటర్ కొత్త చిన్నజంగిరెడ్డి తెలిపారు ఈనెల 9నుండి 15వతేదీవరకు కంటి పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు.అదేవిధంగా 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు అవసరమైన వారికి కంటి శస్త్ర చికిత్సలు చేస్తారని ఆయన తెలిపారు. ఈపరీక్షలు అనూషప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఉండవల్లి జలందర్‌రెడ్డి స్వగృహ ప్రాంగణంలో నిర్వహిస్తారని చెప్పారు. కంటి పరీక్షలు అవసరమైన వారు ప్రతిరోజు ఉదయం 9 గం.లనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ ఫోన్ నంబర్ల 8008106566, 7989131262, 8897384164 ను సంప్రదించాలని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఉప్పునుంతల మండల ప్రజలు ఈ కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## న్యాయం జరిగే వరకు దీక్షకు కొనసాగిస్తాం..

**రేవల్లి మార్చి3 ప్రభాతవార్త:** రేవల్లి మండల పరిధిలోని బండరావిపాకుల గ్రామం శ్రీ ఎదుల వీరాంజనేయ ప్రాజెక్టులో బండరాయి పాకుల,కొంకలపల్లి 2015లో ముంపునకు గురయింది.కొందరికి పునరావాసం డబ్బులు రాలేదు.సంవత్సరాలు గడుస్తున్న పరిహారం అందలేదు.18 రోజుల నుంచి దీక్ష చేస్తున్న అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని అధికారుల తీరుకు నిరసనగా బాధితులు దీక్ష 18 రోజులకు చేరింది.స్పందించడం లేదని ఆవిధంగా వ్యక్తం చేస్తున్నారు.దీక్ష చేస్తూ వారి నిరసనను తెలియజేశారు.36 నెలల నుండి తిరుగుతున్న మాకు పునరావాసం డబ్బులు కొత్త గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇవ్వడంలేదని పాత గ్రామాల్లో దొంగల బెడద ఉందని మాకు భద్రత కల్పించాలని కోరారు.అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించనని అవసరమైతే దేనికైనా ముందుకు పోతానని సుకుమార్ రెడ్డి అన్నారు.అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని తెలిపారు.



## ప్రజాదీవెన సభను విజయవంతం చేయాలి

**-టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి**



**దేవరకద్ర,మార్చి 04 ప్రభాతవార్త:** పాలమూరు న్యాయయాత్ర ముగింపు సందర్భంగా మహబూబ్‌నగర్‌లో ఈ నెల 6న నిర్వహించే ప్రజాదీవెన సభను విజయవంతం చేయాలని టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.అరవింద్‌కుమార్‌రెడ్డి కోరారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతున్నారన్నారు.ఆ రోజు సాయంత్రం 4లకు యంవీఎస్ కళాశాల మైదానంలో ఈ సభ జరుగుతుందన్నారు.కావున ఈ సభకు కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరుకావాలని అరవింద్‌కుమార్‌రెడ్డి కోరారు.

## పేదల ప్రగతే కాంగ్రెస్ ధ్యేయం..

**-కౌకుంట్ల మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి**



**దేవరకద్ర,మార్చి 04 ప్రభాతవార్త:** పేదల ప్రగతే కాంగ్రేస్ ప్రదాన ధ్యేయమని కౌకుంట్ల మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి అన్నారు.ఆయన సోమవారం మాట్లాడారు.ఈ నెల 11 నుండి ఇందిరమ్మ ఇళ్ళు పథకాన్ని కాంగ్రేస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందన్నారు.దీంతో ప్రజలకు సొంత ఇంటి కళ నెరవేరనుందన్నారు.అర్హులైన వారందరికి ఇళ్ళ స్థలాలతో పాటు రూ.5లక్షల రూపాయలను అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే పాలమూరు న్యాయయాత్ర ముగింపు సందర్భంగా మహబూబ్‌నగర్‌లో ఈనెల6న నిర్వహించే ప్రజాదీవెన సభను విజయవంతం చేయాలని అయన కోరారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతున్నారన్నారు.ఆ రోజు సాయంత్రం 4లకు యంవీఎస్ కళాశాల మైదానంలో ఈ సభ జరుగుతుందన్నారు.కావున ఈ సభకు కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరుకావాలని రాఘవేందర్‌రెడ్డి కోరారు.

## ఆధ్యాత్మికతను సంతరించుకున్న అలంపూర్ ఆలయాలు..

**శివరాత్రి వేడుకలకు ఆలయాలు ముస్తాబు**

**అలంపూర్ మార్చి 4 ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన ఐదవ శక్తి పీఠం అలంపూర్ శ్రీ జోగులాంబ అమ్మవారు, బాల బ్రహ్మేశ్వరా స్వామి ఆలయాలు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా అలంపూర్ పట్టణం ఆధ్యాత్మికత శోభను సంతరించుకుంది. మహోత్సవాల్లో భాగంగా సోమవారం మహాకుంభాబిషేకంతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9 గంటలకు మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, ఆచార్యది, రుత్వి వరణం సాయంత్రం 4.30 గంటలకు యాగశాల ప్రవేశం , అంకురార్పణ, సర్వతో భద్రమండల దేవతా ఆహ్వానం నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆలయ ఈవో పురేంద్ర కుమార్, చైర్మన్ చిన్ని కృష్ణయ్య నాయుడు అర్చకులు తదితరులు పాల్గొన్నారు. 5 వ తేది హోమాలు, నీరాజన మంత్ర పుష్పం, 6వ తేదిన హోమాలు , చతుర్వేత పారాయణం ఉంటాయని, 7వ తేదిన తెల్లవారుజామున 4 గంటలకు కళ్యాణము, 8వ తేది మహా కుంభాబిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో పురేంద్ర కుమార్ తెలిపారు.



**ఆలయాలు ముస్తాబు..**
**మహాశివరాత్రికి ఏర్పాట్లు**
**పూర్తి చేసిన ఆలయ అధికారులు**

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయాలకు రాష్ట్రం నలుమూలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకుంటారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా క్యూలైన్లు, చలువ పందిళ్లు, వేస్తున్నట్లు త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయన ఆలయ ఈవో తెలిపారు.



## సీసీ కెమెరాలు బయోమెట్రిక్ కాదు పెట్టాల్సింది..

# ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలి..

**కొత్తకోట,మార్చి 4,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులను దొంగలు గా చిత్రీకరిస్తూ అంగన్వాడి కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ పెట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసర్వించుకోవాలని ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి సౌకర్యాలు కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం కొత్తకోట పట్టణంలో అంగన్వాడీ టీచర్ల ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ 1975 అక్టోబర్ 2న ఏర్పడిందని 48 సంవత్సరాలు కావస్తున్న 60 శాతం కేంద్రాలకు పక్క భవనాలు లేవని బాత్రూములు మంచినీటి సౌకర్యం కరెంటు కాంపౌండ్ వాల్స్ లేవుని 10 సంవత్సరాలు అయినా ఆరోగ్యలక్ష్మి మెస్ చార్జీలు పెంచలేదని ఆయన చెప్పారు.కేంద్రాలలో బీరువాలు టేబుల్స్ కుర్చీలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.సరిపడ వంట పాత్రలు ఇవ్వలేదని కూరగాయలు పాలు బద్రపరచుకోవడానికి ఫ్రిజ్లు ప్రభుత్వం ఇవ్వలేదని సోప్స్ చీపుర్లు బిందెలు బకెట్లు సరిపోను ఇవ్వడం లేదని ఆరోపించారు.ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యత అసలు లేకుండా పోతుందని చెప్పారు.కోడిగుడ్లు ప్రభుత్వం సప్లై చేస్తున్నారని చెప్పారు.కోడిగుడ్లు ప్రభుత్వం సప్లై చేస్తున్న 50 గ్రాముల గుడ్లు అసలు సప్లై చేయడం లేదని అతి చిన్నవి పిట్ట గుడ్లలాంటివి సప్లై చేస్తున్నారని చెప్పారు.గ్యాస్ బిల్లులు ఇవ్వడం లేదని సెంటర్ అద్దెలు టిఎడిఎలు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయని అంగన్వాడి కేంద్రాల్లో సౌకర్యాలు లేక అస్తవ్యస్తంగా ఉన్నాయని సీసీ కెమెరాలు బయోమెట్రిక్ కాదు పెట్టాల్సింది ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీ టీచర్స్ హెల్పర్లను పర్మినెంట్ చేయాలని ఎన్నికల ముందు 24 రోజుల సమ్మె కాలం వేతనాలు కూడా నేటికీ చెల్లించడం లేదని కాంగ్రెస్ తన మ్యానిఫెస్టో లో పెట్టిన 18 వేల వేతనము పిఎఫ్ సౌకర్యం పైన నేటికీ స్పందించడం లేదని చెప్పారు.ఐసిడిఎస్ తో పాటు బిఎల్ఓ ప్రభుత్వం చెప్పే అనేక సర్వేలు చేస్తున్న అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకుండా దొంగలుగా చిత్రీకరించడం దుర్మార్గమని ఆయన ఆరోపించారు.క్వాలిటీతో కూడిన పోషకాహారం సప్లై చేసే విధంగా ఫుడ్ సప్లై చేసే కాంట్రాక్టు వ్యవస్థ పైన ప్రభుత్వం నిఘ పెట్టాలని అంగన్వాడీ టీచర్ల ఆయాల సమస్యలు పరిష్కరించాలని లేనట్లయితే మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు వనజ కుమారి,ఆత్మకూర్ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు సావిత్రి,ప్రసన్న,కళావతి,బాలేశ్వరమ్మ,అన్నపూర్ణ,దీనమ్మ,తస్లిం,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడిలతో మాట్లాడుతున్న నాయకులు

# కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలకు తెర పడేనా...?

**మొదటి పేజీ తరువాయి భాగం..**

టికెట్ రాగా టికెట్ మాత్రమే వచ్చిందని బిఫారం రాదని మేఘారెడ్డికి వస్తుందని ప్రచారాన్ని జోరుగా నిర్వహించి నామినేషన్‌కు ముందు రోజు మేఘారెడ్డికి బిఫారం రావడంతో వర్గపోరుకు మరింత బీజం పడింది. ఎన్నికల ప్రచారంలో అంటిముట్టనట్లుగా చిన్నారెడ్డి వర్గీయులు పనిచేశారని విమర్శలు సైతం ఉన్నాయి. అప్పటి నుండి నేటి వరకు వర్గ పోరు మాత్రం ఎక్కడ తగ్గేది లేదన్నట్లుగా వ్యవహరించడం అటు కార్యకర్తల్లో ప్రజల్లో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందా లేక ఎక్కడ వేసినా గొంగడి అన్నట్లుగా మారుతుందా అన్నదే ప్రశ్నార్థకంగా మారిందని బాహటంగా విమర్శిస్తున్నారు.

**ఎమ్మెల్యే వర్గం వర్సస్**
**రాష్ట్రప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వర్గం ...**

సీనియర్ సిట్టింగ్ ఎమ్మెల్యే కాదని బిఫారం ను దక్కించుకుని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని ఓడించి ఎన్నికల్లో విజయంను మేఘారెడ్డి సాధించారు. టికెట్‌ను వదులుకున్న చిన్నారెడ్డికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే సముచిత స్థానం దక్కుతుందని ఎమ్మెల్సీ కోటాలో ఎమ్మెల్సీ లేదా రాజ్యసభ సభ్యుడు ఇలా నామినేటెడ్ పదవి వస్తుందని చిన్నారెడ్డి వర్గీయులు చెప్పుకుంటు వస్తున్నారు. ఎన్నికల ఫలితాల తరువాత ఒకటి రెండు సార్లు మాత్రమే చిన్నారెడ్డి వనపర్తికి వచ్చిన ఖచ్చితంగా పదవి వస్తుందని ఆశించారు. అనుకున్నట్లుగానే చిన్నారెడ్డికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా పదవి రావడంతో ఒక్కసారిగా ఎమ్మెల్యే మేఘారెడ్డి, చిన్నారెడ్డి వర్గాల్లో వర్గ పోరుకు మరింత బీజం పడింది. చిన్నారెడ్డికి పదవి రావడంతో శుభాకాంక్షలు తెలుపుతూ వివిధ పార్టిల నాయకులు పార్టిలో చేరడం వారికి కండువాలు కప్పి స్వాగతించడంతో వర్గ పోరు మరింత పుంజుకుంది. ఎమ్మెల్యేకు తెలియకుండా ఎలా బిఆర్ఎస్, వివిధ పార్టిల నాయకులను చేర్చుకుంటారని అంశంను తెరమీదకు తెస్తూ ఇరు వర్గాల నాయకులు పోరుకు సిద్దమయ్యారు.

**ఈ నెల 2వ తేదిన ఎమ్మెల్యే వర్గీయులు ..**

ఈ నెల 2వ తేది శనివారం రోజున ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్గీయులు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా చిన్నారెడ్డికి పదవి రావడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారెడ్డి ఒంటెద్దు పోకడ పోతున్నారని ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకుని ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టి నాయకులను కాంగ్రెస్ పార్టిలోకి చేర్చుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టి అధికారంలోకి రావడానికి అహర్నిషలు కష్టపడ్డామని తీరా అధికారంలోకి వచ్చిన తరువాత నామినేటెడ్ పదవి రావడంతో ఇష్టానుసారంగా నాయకులను చేర్చుకోవడం ఏంటని ఎమ్మెల్యే వర్గీయులు ప్రశ్నించారు. స్వార్థ రాజకీయం కోసం కష్టపడి పని చేసిన నాయకులను కార్యకర్తలను కలుపుకుని పోవాలని, రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు ఉన్నాయని క్రమ శిక్షణ కమిటి చైర్మన్‌గా వనపర్తి నియోజకవర్గంలో వర్గాలు తయారు చేయడం వల్ల మిగితా నియోజకవర్గాల్లో కూడా వర్గాలు ఏర్పడే పరిస్థితి ఉందని వారు హితువు పలికారు.



ఈ నెల 2వ తేదిన(శనివారం ) విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్గానికి చెందిన నాయకులు ( ఫైల్)

**ఈ నెల 3వ తేదిన రాష్ట్ర ప్రణాళిక**
**సంఘం ఉపాధ్యాక్షులు చిన్నారెడ్డి వర్గీయులు :**

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులు అంతా ఏకమై నిద్రహారాలు మాని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పూర్వవైభవాన్ని తీసుకుని వచ్చారని, కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టి పని చేస్తుందని ఆ దిశగా పార్టిలోకి స్వచ్చందంగా వస్తున్న నాయకులను, కార్యకర్తలను చేర్చుకుంటే తప్పేంటని, పార్టిలోకి వచ్చే ప్రతి నాయకుడు, కార్యకర్తల వల్ల పార్టికి బలం పెరుగుతుందని పార్టి అధిష్టానం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు చిన్నారెడ్డి ముందుకు సాగుతున్నారని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి వర్గీయులు అన్నారు. మీరు ఏ పార్టిల నుండి ఎన్ని రోజుల ముందు పార్టిలోకి వచ్చారో అందరికి తెలుసునని, ఏనాడైనా మిమ్మల్ని వ్యతిరేకించామన్నారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి పార్టిలో పాత కొత్త అనే తేడాలు లేవని అందరం కలిసి పనిచేద్దామని చెప్పిన మాటలు ఆదర్శంగా ఉన్నాయని కొంతమంది ఎమ్మెల్యేను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో కొంతమంది నాయకులతో కలిసి చిన్నారెడ్డికి టిక్కెట్ వద్దని గ్రూపు రాజకీయానికి తెరలేపింది మీరని, అధిష్టానం నుండి టికెట్ చిన్నారెడ్డికి వచ్చిన సమయంలో కొంతమంది నాయకులతో కలిసి జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్‌లో సమావేశం పెట్టుకుని టిక్కెట్ వస్తే హస్తం గుర్తు టిక్కెట్ రాకుంటే స్వతంత్ర్య అభ్యర్థి కింద సింహం గుర్తు మీద పోటీ చేస్తామని చెప్పింది నిజంకాదా అని వారు ఎమ్మెల్యే వర్గీయులను ప్రశ్నించారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు చిన్నారెడ్డిలు ఇద్దరు కలిసి పని చేస్తే ఇష్టం లేని కొందరు నాయకుల వల్ల ఇబ్బందులు అవుతున్నాయని ఇప్పటికైనా మారి నియోజకవర్గ అభివృద్ధి దిశగా కలిసి రావాలని వారు హితువు పలికారు.



ఈ నెల 3వ తేదిన (ఆదివారం) విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి వర్గానికి చెందిన నాయకులు ( ఫైల్)

అధికార పార్టిలో గ్రూపు రాజకీయాలతో
**అభివృద్ధి జరుగుతుందా లేక పడకేస్తుందా.... ?**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దాదాపు 10 ఏండ్లు తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఉమ్మడి జిల్లాకు చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఒకవైపు అయితే మరొకవైపు వనపర్తితో సంబంధాలు ఉన్న విషయం అందరికి తెలిసిందే. వనపర్తి నియోజకవర్గంలో ఎంపీపీ నుండి ప్రజలందరి మద్దతుతో ఎమ్మెల్యేగా మేఘారెడ్డి గెలుపొందడం సీఎం రేవంత్ రెడ్డి సన్నిహితం కావడం, ఢిల్లి పెద్దలతో, సీఎం రేవంత్ రెడ్డితో మంచి సన్నిహితం ఉన్న చిన్నారెడ్డికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా పదవి రావడంతో రాష్ట్ర చరిత్రలోనే ఒక నియోజకవర్గంలో ఒకరు ఎమ్మెల్యేగా ఉన్న మళ్లీ నామినేటెడ్ పదవి రావడం వనపర్తి చరిత్ర పుటల్లో నిలిచిపోయిన విషయం. అటు సీఎం ఇటు ఎమ్మెల్యే, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు పదవి రావడంతో వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రజలు అనుకుంటున్న తరుణంలో వర్గాలుగా ఉన్న నాయకులు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మీద, ఎమ్మెల్యే మేఘారెడ్డి మీద విలేకరుల సమావేశాన్ని పెట్టుకుని బాహటంగా విమర్శించుకోవడంతో అభివృద్ధి పరుగులు పెడుతుందా లేదా సందేహాలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. వర్గాలుగా పోట్లాడుకుంటారా లేక ప్రజల అభివృద్ధి కోసం ఒక్కటిగా మారి అభివృద్ధి చేస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారిందని ప్రజలు బాహటంగా చర్చించుకుంటున్నారు.

# ప్రభుత్వం బీడీ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి..

**అమరచింత, మార్చి 4,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న బీడీ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలని తెలంగాణ బీడీ అండ్ సిగర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఎండి మహమూద్ డిమాండ్ చేశారు.సోమవారం అమరచింత మండలం కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా బీడీ కార్మికుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,అనేక ఏళ్లుగా బీడీ కార్మికులుగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న బీడీ కార్మికులకు కనీస వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బీడీ కార్మికుల వేతనాల పెంపు కోసం గత రెండేళ్లకు బీడీ ఫ్యాక్టరీ యజమానులు బీడీ కూలి పెంచాల్సిన యజమానుల గడువు పూర్తయిందని బీడీ కూలి పెంపు కోసం బీడీ ప్యాక్ యజమానులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డిమాండ్ నోటిసు ఇవ్వాలని ఆయన అన్నారు.అమరచింత పట్టణంలో 400 మంది బీడీ కార్మికులకు గుర్తింపుకార్డులు ఉన్న జీవన భృతి ఇచ్చిందని తక్షణమే అనారులను తొలగించి ఆరులను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన డిమాండ్ చేశారు.బీడీ కార్మికులకు వేతనాలు పెంపుతో పాటు పిఎఫ్,గ్రాడ్యువిటీ వీట్,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని బీడీకార్మికుల హక్కుల సాధనకై పోరాటాలకు సిద్దం కావాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేణుగోపాల్,బుచ్చన్న,ఆర్ ఎన్ రమేష్,వెంకటన్న,అనంతమ్మ,మాణి క్యమ్మ,వసంతమా,సుజాత,స్వర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.



అమరచింత సిఐటీయూ కార్యాలయంలో బీడీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎండి మహమ్మద్

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మార్చి04 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చ్08న పురస్కరించుకొని ఆర్‌డీటీ సంస్థ పదర మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన చెంచు మహిళలతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో యొక్క ప్రాధాన్యత మరియు సమాజం యొక్క బాధ్యత గురించి సఖీ వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది అయినా సెంటర్ అడ్మినిస్ట్రేటర్ పుట్టపాగ సునిత, లీగల్ కౌన్సిలర్ సునితలు పాల్గొని మహిళలకు ఉన్న చట్టాల గురించి వారు ఎదుర్కొంటున్న వివిధ రకాల లైంగిక సామాజిక, ఆర్థిక, శారీరక మానసిక ఇబ్బందులను ఏవిధంగా అధిగమించాలో వారికి వివరించారు.అవగాహన కార్యక్రమంలో చెంచు జాతికి చెందిన మహిళలు కావడం వల్ల వారికి ఉన్న ఆరోగ్య సమస్యల గురించి, అదే విధంగా వారి కుటుంబాల్లో మద్య పానం వల్ల ఎదుర్కొంటున్న హింస గురించి వారు చర్చించారు. బార్యభర్తల సమస్యలు ఏమైనా ఉంటే సచవన్‌స్టాప్ నెంబరు 181 లేదా 9951940181 నెంబరకు పోన్ చేసి వారి సమస్యలను వివరించి వారికి కావాల్సిన కౌన్సిలింగ్, పోలీస్ రక్షణ తాత్కాలిక వసతి, న్యాయ సహాయం పొందవచ్చునని, మరియు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచుతారని, 18 సంవత్సరాలు దాటని బాల బాలికలకు వివాహం జరిగించకూడదని, చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని వివరించారు. నాగర్‌కరర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో కార్యాలయం ఉందని, బాధిత మహిళలు ఉంటే కార్యాలయంలో సంప్రదించాలన్నారు.



మహిళలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# ఫిర్యాదు దారుల సమస్యల మీద పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుంది..

**వనపర్తి టౌన్ మార్చి 4 ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి అన్నారు.సోమవారం నాడు వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్.పి రక్షిత కె మూర్తి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది.జిల్లా నలుమూలల నుండి మొత్తం 05 ఫిర్యాది దారులు రావడం జరిగినది.పరస్పర గొడవలు 01,భార్యభర్తల ఫిర్యాదులు 01,భూ తగాదా ఫిర్యాదులు03.



జిల్లా పోలీస్ కార్యలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్, బిపి పరీక్షా శిబరం..



**నారాయణపేట ప్రతినిధి,మార్చి 04 ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత డయాబెటిక్, బిపి పరీక్షా కేంద్రాన్ని అధ్యక్షులు బి.అంబదాసురావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సుమారు వందమందికి ల్యాబ్ టెక్నిషియన్‌లు పరీక్ష నిర్వహించగా 30 మందికి మధుమేహం, 40 మందికి బిపి ఉన్నట్లు గుర్తించారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు ఎస్.రమేష్‌రావు, రీజియన్ ఛైర్మన్ అనుగొండ శ్రీనివాస్, విజన్ ఛైర్మన్ అంజన్ ప్రసాద్, కోశాధికారి సత్యాంజనేయులు, పృథ్వీరాజ్, జాయింట్ సెక్రెటరీ టి. రాకేష్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో 1వ తరగతి గిరిజన బాల,బాలకల ప్రవేశాలు

**వనపర్తి టౌన్ మార్చి 4 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా వాస్తవ్యులైన అర్హులైనా గిరిజన బాల,బాలికల నుండి 2024,25 విద్యాసంవత్సరములో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్ (బేగంపేట,రామాంతపూర్) యందు 1వ తరగతిలో (డేస్కాలర్)ప్రవేశము కొరకు,తేది 01.06.2017 నుండి 31.5.20218 మధ్య కాలములో జన్మించిన,అర్హులైనా గిరిజన,ఎరుకల విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తుతో అన్ని దృవీకరణ పత్రముల జిరాక్స్ పై అట్టేస్ట్ చేయించి జతపరిచి తేది 11.03.2024 సాయంకాలము 5.00 గంటలలోపు జిల్లా గిరిజనఅభివృద్ధి అధికారి,వనపర్తి రూమ్ నెంబరు.118,సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయము,మర్రికుంట,వనపర్తి వారి కార్యాలయములో సమర్పించవలేను.తల్లిదండ్రులు వార్షిక ఆదాయము రూ.1,50,000/ లు గ్రామీణ ప్రాంతము వారికి రూ.2,00,000/ పట్టణ ప్రాంతము వారికి మించరాదు కుల,అదాయ,నివాస దృవీకరణ పత్రములు సంబందిత మండల తహసీల్దార్ల నుండి మీ సేవ ద్వారా పొందవలెను.దరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము,వనపర్తి వారి కార్యాలయము నుండి పొందవచ్చును తేది 11.03.2024 సాయంత్రం 5.00 గంటలకు తదుపరి వచ్చిన దరఖాస్తులు ఎట్టి పరిస్థితులలో తీసుకొనబడవు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు, తేది 14.03.2024 ఉదయము 11.00 గంటలకు లాటరీ పద్ధతి ద్వారా సమావేశ మందిరము,సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయముల మర్రికుంట,వనపర్తి నందు ఎంపిక చేయబడును.సంప్రదించు సెల్ నెంబర్ 8523073971 అన్ని గిరిజనఅభివృద్ధి అధికారి తెలిపారు.

# మునిరంగస్వామి జాతరలో కనీస వసతుల కల్పనకు విరాళం



సాంస్కృతిక కార్యక్రమాల్లో నృత్యాలు ప్రదర్శించిన చిన్నారుల్ని అభినందిస్తున్న కేసిరెడ్డి

**భూత్పూర్,మార్చి 4,ప్రభాతవార్త:** భూత్పూర్‌లో వెలసిన చింతల మునిరంగస్వామి ఎంతో మహిమలు కల్గిన దేవుడని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.జాతర కమిటీ ఆహ్వానం మేరకు కేసిరెడ్డి ఆదివారం రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మునిరంగస్వామి జాతరకు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తరలిరావడం కన్పించిందని,ఎంతో మహిమ ఉంటే తప్పా భక్తులు రారని,జాతరకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బంధులు పడకుండా వారి కనీస వసతుల కల్పన కోసం తన వంతు సహాయంగా రు.51వేలు విరాళం ఇస్తున్నానన్నారు.కాంగ్రెస్ పార్టీ తంఫున ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)తో మాట్లాడి భక్తుల కోసం విడిది కోసం ప్రత్యేక షెడ్లు, ప్రహరీ,మూత్రశాలలు,మంచినీటి సౌకర్యం వంటి కనీస వసతులుకల్పించేందుకు కృషిచేస్తానని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులు చేసిన నృత్యాలను చూసి కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి చిన్నారుల్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాగమ్మతో పాటుఉత్సవ కటిమి సభ్యులు బోరింగ్ నర్సింహులు,గడ్డం యాదయ్య,గడ్డం రాజు,గడ్డం ప్రేమ్, భీమస్వామి, గడ్డంరాములు, బజారు పరుశురాం,మండి ఆటో వెంకటయ్య,గడ్డం ఎల్లప్ప,గడ్డం శ్రీనివాస్‌తోసాటు కాంగ్రెస్ నాయకులు జైదు శ్రీనివాసులు,గోవర్ధన్‌గౌడ్,లిక్కి విజయ్‌గౌడ్,హరియా నాయక్,లాలు నాయక్,పవన్ తదితరులు పాల్గొ న్నారు.

# భూత్పూర్ జాతరలో ఆకట్టుకున్న శ్రీకృష్ణరాయభారం నాటకం



శ్రీకృష్ణరాయభారం నాటకంలో దుర్యోధన పాత్రలో అలరించిన బోరింగ్ నర్సింహులు

**భూత్పూర్,మార్చి 4, ప్రభాతవార్త:** భూత్పూర్ మునిరంగస్వామి బ్రహ్మోత్సవాల్లో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఐదో రోజైన సోమవారం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బోరింగ్ నర్సింహులు ప్రధాన భూమికగా నిర్వహించిన ఖశ్రీకృష్ణరాయభారంగ నాటక ప్రదర్శన జాతర భక్తులు, ప్రజాప్రతినిధుల్ని ఆకర్షించింది.ఈ నాటక ప్రదర్శనను స్థానిక మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మునిరంగస్వామి జాతర ప్రతీ ఏటా దినదినప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు.ఏటా భక్తుల సంఖ్య పెరుగుతోందని చెప్పారు. జాతరలో కనీస వసతుల కల్పనకు తన వంతు కృషిచేస్తానని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంధులు తలెత్తకుండా మున్సిపాలిటీ తరఫున అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న బ్రహ్మానందచారి నాటక అకాడెమి అధ్యక్షుడు టి మురళిధర్‌గౌడ్ మాట్లాడుతూ గొప్ప మహిమ కల్గిన దేవుడు మునిరంగస్వామిఅని అందుకే ప్రతీ ఏటా భక్తులకు తన వంతు సహకారంగా అన్నదానం నిర్వహిస్తున్నానని చెప్పారు.ఇంకా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సత్తూర్ నారాయణగౌడ్,బోరింగ్ నర్సింహులు,గడ్డంయాదయ్య తదితరులు ప్రసంగించగా,పులగుర్ల మల్లేష్, గడ్డంప్రేమ్,గడ్డంరాములు,గడ్డం ఎల్లప్ప,గడ్డం శ్రీనివాసులు,వడ్ల బ్రహ్మయ్య, సత్తూర్ అశోక్‌గౌడ్,గడ్డం భీమస్వామి,బజారు పరుశురాం,దొబ్బలి శ్రీశైలం, మండి ఆటో వెంకటయ్య,గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవాలి



మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అమృత

**ఉప్పునుంతల,మార్చి 04ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అమృత, బిపాషా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక రైతు వేదికలో జరిగిన మహిళల అవగాహన సదస్సులో వారు పేర్కొన్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రోజువారిగా వేడుకలు విజయవంతంగా సాగించాలని, వేడుకలకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ అవగాహన సదస్సు లో ఐకెపి ఎపిఎంసైదులు,మండల విస్తీర్ణాధికారిణి మంజుల,అంగన్‌వాడి సూపర్ వైజర్‌లు అమృత, బిపాషా,ఉమెన్స్ హబ్ జెండర్ స్పెషలిస్టు సునిత, జయమ్మ, అంగన్‌వాడి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరాలకు అపూర్వ స్పందన



**ఉప్పునుంతల,మార్చి 04 ప్రభాతవార్త:** పశుసంవర్ధకశాఖ వారి ఆదేశాల మేర కు జిల్లా పశువైద్యాధికారుల సూచనల మేరకు మండలంలో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమానికి గ్రామాలలో అపూర్వ స్పందన లభించింది. సోమవారం మండలంలోని పిరట్వాన్‌పల్లిలో 226 పశు వులకు టీకాలు వేయడం జరిగిందని పశువైద్యాధికారి డా. నరెందర్ తెలిపారు.ఈ శిబిరంలో పశువైద్యాధికారి డా.నరెందర్‌తో పాటు సిబ్బంది బాలకోటి, కమల,వెంకటేశ్వర్లు, చెన్నయ్య, హబీబ్ రైతులు పాల్గొన్నారు.

**నేడు ఉప్పునుంతలలో :** పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నేడు మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో శిబిరం నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి డా. నరెందర్ తెలిపారు. సకాలంలో పాడి రైతులువచ్చి ఈఅవకాశాన్నిసద్వినియోగంచేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# సామాజిక విజ్ఞాన అవగాహన కార్యక్రమం

**రేవల్లి మార్చి 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో సామాజిక విజ్ఞాన కళాశాల,సైఫాబాద్,హైదరాబాదుకు చెందిన విద్యార్థులు తమ ఆర్ఎడబ్ల్యూఈపి,ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు ప్రోగామ్‌ను ఏర్పాటు చేసారు. దీనిలో వారు చేసిన వస్తువులను చార్టర్లను ప్రదర్శన చేసారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎసర్ డా.జెల్లాసత్యనారాయణ, కాలేజీ డీన్ డా.వి.విజయలక్ష్మి,ఉపాధ్యాయ బృంధం గ్రామ సర్పంచ్ రమేష్,ఎంపీటీసీ వలమ్మ, శాంతయ్య,కెవికె అధికారులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు విద్యార్థులు చేసిన కార్యకలాపాలు గురించి చాలా చక్కగా వివరించారు.గ్రామ పెద్దలు,గ్రామస్తులు అందరు చాలా చక్కగా తమ అభిప్రాయాలను వివరించారు. విద్యార్థులు కూడా తమఅనుభవాన్ని వ్యక్త పరిచారు.కార్యక్రమంలోవిద్యార్థులుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి పోలియో చుక్కల పంపిణీ

**ఐదు సంవత్సరాల్లోపు ఉన్న చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలి : డిఎంఅండ్‌హెచ్ఓ సుధాకర్‌లాల్**



పోలియో చుక్కలు పంపిణీని పర్యవేక్షిస్తున్న అధికారులు

**బిజినేపల్లి,మార్చి 04 ప్రభాతవార్త:** మండలంలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తున్న వైద్య సిబ్బంది పనితీరును డిఎంఅండ హెచ్ఓ సుధాకర్‌లాల్, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డా కె.రవి కుమార్‌నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగనూరులో నిర్వహిస్తున్న పోలియో కార్యక్రమాన్ని సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పుట్టినప్పటి నుండి ఐదు సంవత్సరాల్లోపు ఉన్న చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. గ్రామంలోని అన్ని ఇళ్లను, అన్ని హైరిస్క్ ఏరియాలు, అంగన్‌వాడి స్కూళ్లలో వైద్య సిబ్బంది పరిశీలన చేయాలని, ఏ ఒక్క చిన్నారిని చుక్కలు వేయకుండా వదిలేయొద్దని సూచించారు. అనంతరం మంగనూరు ప్రధాన రోడ్డుపై గల అభయ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో శివస్వాముల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డా.కె.రవికుమార్‌నాయక్,లట్టుపల్లి వైద్యాధికారి డా.బి.ఆలోచన, జిల్లా వ్యాక్సిన్ స్టోర్స్ మేనేజర్ డి.కుమార్, హెల్త్ అసిస్టెంట్ టి. యాదగిరి, పి. పద్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసి జన గర్జన మహాసభను విజయవంతం చేద్దాం

- బిసిసమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్‌సాగర్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బిసి సంఘం నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 04 ప్రభాతవార్త:** బిసి సమాజ్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బిసి జనగర్జన మహాసభను విజయవంతం చేయాలని బిసి సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ సాగర్ పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిసి సమాజ్ కార్యాలయంలో సంఘ పెద్దలు అందరూ కలిసి బిసి సమాజ్ కార్యాలయంలో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈనెల 10న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే బిసి జనగర్జన మహాసభను జిల్లా నలుమూలల నుంచి అన్ని కుల సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు విచ్చేసి సభను విజయవంతంచేయాలని, స్థానిక సంస్థలఎన్నికల్లో బిసిల పాత్ర ఎలా, భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై సమావేశం ఉంటుందని పెద్ద సంఖ్యలో బిసిలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మికాత్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ డికె. నాయి, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహెందర్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, మహబూబ్‌నగర్ రజక సంఘం అధ్యక్షుడు దుర్గేష్,బిసి జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, బిసి సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్‌శేఖర్,తెలంగాణ రజకరిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. సత్యం, రజక సంఘ నాయకుడు సాయిలు, బిసి సమాజ్ సభ్యులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి ఉత్సవాల్లో ఎద్దుల బండ్ల ఊరేగింపు

- ఉత్సవాలకు హాజరైన ఉమ్మడి జిల్లా భక్తులు



చౌడేశ్వరి ఉత్సవాల్లో ఎద్దుల బండ్ల, పొటేళ్ల బండ్లను ఊరేగిస్తున్న దృశ్యం

**బిజినేపల్లి,మార్చి04 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని చౌడేశ్వరి అమ్మవారి ఉత్సవాల్లో ఎద్దుల బండ్ల ఊరేగింపు సోమవారం భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించారు. భక్తుల కొంగు బంగారంగా పిలుచుకునే చౌడేశ్వరి అమ్మవారి ఉమ్మడి జిల్లా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం ఆలయంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణ మధ్య అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో ఆభరణాలతో అలంకరించారు. అనంతరం హోమ కార్యక్రమాలు నిర్వహించారు. యాదవ కులస్తుల ఆధ్వర్యంలో అమ్మవారికి చీర సారెలు సమర్పించారు. ఉత్సవాల్లో గ్రామ రైతులు అమ్మవారి భక్తులు తమ ఎద్దుల బండ్లను ప్రత్యేక ఆకర్షణగా తయారు చేసి అమ్మవారి ఆలయం చుట్టూ ఊరేగించారు. సోమవారం జరిగిన ఉత్సవాల్లో పొటేళ్లతో తయారు చేసిన ఎద్దుల బండ్ల ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శివసత్తుల పూనకాలతో అమ్మవారిని భక్తి శ్రద్ధల మధ్య భక్తులు కొలుచుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ సైపుల్లా

**లింగాల,మార్చి04 ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ సైపుల్లా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని శ్రీకోదండ రామాలయంలో లింగాల, బల్మూరు చెంచులతో ఆర్డిటి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమానికి ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ సైపుల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు మహిళలతో, పురుషులతో, ఆర్డిటి సిబ్బంది కలిసి బెలూన్ ఆటలు ఆడారు.అనంతరం ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ సైపుల్లా మాట్లాడుతూ మహిళలు ఐక్యతతో ముందుకెళ్లాలని సూచించారు. ప్రతి మహిళ సంఘాల్లో ఉంటూ సంఘాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో ఎక్కువగా ఆడపిల్లలకు చిన్న వయసు లోనే వివాహాలు చేస్తున్నారని,ఆ విధంగా చేయకూడదని, పిల్లలను చదువుకోవడానికి ప్రోత్సహించాలని కోరారు. మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.కార్యక్రమంలో అడ్వకేట్ రవికుమార్,సీనియర్ అసిస్టెంట్ తిరుపతమ్మ, ఆర్డిటి ఏరియా టీం లీడర్ రాధా, ఆర్డిటి సిబ్బంది పాల్గొన్నారు.

# అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



అదనపు ఎస్పీకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 04 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని రెండు లాడ్జీల ముందు మహిళలు విచ్చల విడిగా రోడ్డుపై ఉంటూ అమాయక ప్రజలను బలవంతం చేస్తూ దోచుకుంటున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ చెందిన పలువురు సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయంత్రం వేళలో విచ్చలవిడిగా ఈ ప్రాంతంలో సంచరిస్తూ అటువెపుగా వెళ్లేవారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారిలో వారు తగువు పెట్టుకుంటూ సాధారణ ప్రజలపై దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువైపు వెళ్లే ప్రజలకు రక్షణ కల్పించాలని అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో శేఖర్, పవన్ తదితరులు ఉన్నారు.

# మసీద్‌లను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్



**కల్వకుర్తి, మార్చి04 ప్రభాతవార్త:** త్వరలో ప్రారంభం కానున్న రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ప్రార్ధనలు చేసుకోవడానికి మసీద్‌లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్‌తో కలిసి పట్టణంలోని పలు మసీద్‌లను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించి మసీద్‌లలో ఉన్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.రంజాన్ మాసం త్వరలో ప్రారంభమవుతున్న దృష్ట్యా ముస్లిం సోదరులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. మసీద్‌లలో పారిశుధ్య కార్యక్రమాలు చేయుటకు సానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు చైర్మన్ సూచనలు చేశారు. మంచినీరు సరఫరాలో ఇబ్బందులు కలుగకుండా ఏఈకి సూచించాలన్నారు. ఉదయం, సాయంత్రం, రాత్రివేళల్లో నమాజ్ సమయాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర తస్లీం, నాయకులు సాధిక్, తాహేర్‌అలీ, జాహేద్ ఆయా మసీద్‌ల కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఇంటింటికి పోలియో చుక్కల పంపిణీ

**కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న జిల్లా ఇమ్మ్యూనైజేషన్ అధికారి రవికుమార్**



పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా ఇమ్మ్యూనైజేషన్ అధికారి రవికుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి04 ప్రభాతవార్త:** 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజంగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఇమ్మ్యూనైజేషన్ అధికారి రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రీపైమరి పాఠశాలలో వైద్య సిబ్బంది గీతాంజలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలియో క్యాంప్‌ను జిల్లా ఇమ్మ్యూనైజేషన్ అధికారి రవి కుమార్ పరిశీలించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి తిరిగి పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలోజిల్లా వ్యాక్సిన్‌స్టోర్స్ మేనేజర్‌కుమార్, పర్యవేక్షణాధికారి నిరంజన్,మల్లమ్మ, కళ్యాణ్, చంద్రకళ, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కల్వకుర్తి డీఎల్‌పీఓగా శ్యాంసుందర్

**కల్వకుర్తి, మార్చి 04 ప్రభాతవార్త:** కల్వకుర్తి డివిజన్ లెవల్ పంచాయతీ అధికారిగా శ్యాంసుందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కల్వకుర్తి డీఎల్‌పీఓగా పనిచేస్తున్న ఫండరీనాథ్ మహబూబ్‌నగర్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. నారాయణపేట డీఎల్‌పీఓగా పనిచేస్తున్న శ్యాంసుందర్ బదిలీపై కల్వకుర్తికి విచ్చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన డీఎల్‌ఓపీ శ్యాంసుందర్‌ను ఎంపీఓ దేవేందర్‌తో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు లింగం, రమేష్, బాలరాజు, రజియాబేగం, సురేష్, కృష్ణగౌడ్, ఆంజనేఉలు, కిరణ్ ఉన్నారు.



డీఎల్‌పీఓగా బాధ్యతలు చేపట్టిన శ్యాంసుందర్‌కు స్వాగతం పలుకుతున్న ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు

**శ్రీరంగాపురం,మార్చి 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి సీసీ రోడ్డు పనులను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించడం జరిగింది. మండలఅధ్యక్షులు రాములుయాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో 12లక్షల రూపాయలు వెంకటాపురం గ్రామానికి మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో ఇప్పటికే చేపట్టిన సీసీ రోడ్డు పనులు దాదాపు పూర్తి కావచ్చాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ వెంకట స్వామి,శంకర్ నాయుడు, ఎస్టీ సెల్ అధ్యక్షులు రఘు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్నగౌడ్,ఎస్సీ సెల్‌అధ్యక్షులు ఆశన్న, కురుమన్న, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# శివస్వాముల ఇరుముడి కార్యక్రమం



**ఉప్పునుంతల, మార్చి04 ప్రభాతవార్త:** మండలంలోని కొరటికల్ గ్రామంలో సోమవారం శివస్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. 41 రోజుల పాటు పవిత్రంగా దీక్ష చేశారు. మహా శివరాత్రిపర్వదినం పురస్కరించుకొని నంద్యాల జిల్లాలో ఉన్న పుణ్య క్షేత్రం శ్రీశైలంలో శివస్వాముల దీక్ష ముగు స్తుందని శివస్వాములు పేర్కొ న్నారు. ఇరుముడి కార్యక్రమం అనంతరం శ్రీశైలంవరకు పాదయత్ర నిర్వహి స్తున్నట్లు గురుస్వామి గణేష్,సత్యనారాయణలు తెలిపారు. ఇరుముడి కార్యక్రమంలో గణేష్, బన్నీ, రమేష్, వెంకటేష్, రవిస్వామిలతో పాటు 13 మంది ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం

- నేలకు ఒరిగిపోయిన ఐరన్ విద్యుత్ స్తంభం



సంఘటన స్థలాని పరిశీలిస్తున్న వైస్ చైర్మన్, కౌన్సిలర్ అలేఖ్య తిరుమల్

**వనపర్తి టౌన్ మార్చి 4 ప్రభాతవార్త :** వల్లబ్‌నగర్ 33వ వార్డులో ఐరన్ విద్యుత్ స్తంభం ఒరిగి కూలిపోవడం జరిగింది. తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ గులాం ఖాదర్ వెళ్లి విద్యుత్ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి వెంటనే ఐరన్ పోల్‌ను తొలగించి స్తంభాన్ని మార్చి వార్డు ప్రజలకు విద్యుత్ అంతరాయం ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అలాగే పట్టణంలోని వివిధ వార్డులలో మిగిలిపోయిన ఐరన్ పోల్స్ లను గుర్తించి వెంటనే సిమెంట్ పోల్స్‌ని ఏర్పాటు చేసి వనపర్తి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలుత్తకుండా చూడాలని విద్యుత్ పై అధికారులకు మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగింది. సంఘటన స్థలానికి ఆలయ చైర్మన్ అయ్యలూరి రఘునాథ చార్యులు, బిఆర్ఎస్ నాయకులు నీల స్వామి, కడెం శేఖర్ సంబంధిత అధికారులు ఉన్నారు.

# బిజేపి నేతలకు ఘన సన్మానం

**దేవరకద్ర,మార్చి04 ప్రభాతవార్త:** దేవరకద్రలో సోమవారం బిజేపి నేతలను ఘనంగా సన్మానించారు.దేవరకద్రలో పార్టీ రాష్ట్ర నాయకుడు డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి ఇంట్లో బిజేపి అసెంబ్లి ప్రభాస్‌యోజన సమావేశాన్ని నిర్వహించారు.పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బంగారుశృతిలతో పాటు పార్టీ నాయకులనుపార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, యజ్ఞభూపాల్‌రెడ్డి, అసెంబ్లిప్రభారిప్రతాప్,దేవయ్య,అసెంబ్లి కన్వీనర్ రమేశ్, రాజగోపాల్,కృష్ణంరాజు,వాకిటిరాజు,చంటి,అంజి,వీరేశ్‌లతో పాటు పార్టీ రాష్ట్ర ఉపాధి అధికారులు,జిల్లా పదాదికారులు,మండల పదాదికారులు, ఆయా గ్రామాలకుచెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, మార్చి 04 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గున్నెళ్ల శ్రీనివాస్ సమకూర్చిన రూ.5 వేలు, 25 కిలోల బియ్యాన్ని ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులకు గ్రామనాయకులు అందించారు. మృతురాలి కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మల్లేష్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్,జయరాం, లక్ష్మణ్, జగదీశ్వర్, అరుణ్, శంకర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**వెల్దండ, మార్చి 04 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బండోనిపల్లి, గుండాల, చొక్కన్నపల్లి గ్రామాల్లోని పశు వైద్య శిబిరం ఆధ్వర్యంలో వైద్యులు శ్యాంసుందర్ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పోషక రైతులు తప్పకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది నరేష్‌రెడ్డి, రియాజ్, వెంకన్న, నర్సింహ్మా,శ్రీను, గోపాల్ మిత్రులు సాయిబాబు, విజయేందర్, మొగులయ్య తదితరులు ఉన్నారు.

# వ్యక్తిపై కేసు నమోదు

**రాజాపూర్,మార్చి 04 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్‌ను కొట్టినందుకు ఓ వ్యక్తిపై కేసు నమోదైంది. సోమవారం రాయపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ యాదయ్య, గ్రామంలో ట్రాక్టర్ నడుపుతూ ఉదయం దాదాపు 7 గం.ల సమయంలో గ్రామంలోని ఇల్లు ఇల్లు తిరుగుతూ చెత్త తీసుకుంటూ వెళుతుండగా తాటికొండ రమేష్‌గౌడ్ ఇంటి సమీపంలోకి రాగానే ట్రాక్టర్‌ను అడ్డగించిన రమేష గౌడ్, మంచినీళ్లు ఎందుకు వదలడం లేదని ట్రాక్టర్‌పై ఉన్న డ్రైవర్ యాదయ్యను కిందికి లాగి కర్రతో కొట్టాడని అడ్డొచ్చిన బాలయ్యను బూతు మాటలు తిట్టిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని యాదయ్య ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసిదర్యాప్తు చేసినట్లుఎస్సై రవి తెలిపారు.

## హన్వాడలో చిరుత కలకలం

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 04 ప్రభాతవార్త:** హన్వాడ మండలంలో చిరుత సంచరిస్తున్నట్లు వార్త కలకలం రేపుతుంది. వివరాల్లోకి వెళ్తే హన్వాడ మండలంలోని రేపు రామన్నపల్లి చుట్టుపక్కల ప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాను పశువులను యధావిధిగా పొలం వద్ద కట్టేసి ఇంటికి రాగా సోమవారం తెల్లవారుజామున వెళ్లి చూసేసరికి లేగదూడ చనిపోయినట్లు రైతు చంద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రామన్నపల్లికి చెందిన వెంకటయ్య అనే రైతుకు చెందిన లేగదూడను కూడా చిరుత హతమార్చినట్లు గుర్తించారు. ఈ మేరకు చుట్టుపక్కల గ్రామాల రైతులు పోలీసులకు, అటవిశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్టు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి గుర్తులనుగమనించి పంచనామా నిర్వహించారు. అయితే చిరుత హతమార్చినట్లు ఆనవాళ్లు పూర్తిగా లేవని పరిశీలించిన తర్వాత వెల్లడిస్తామని తెలిపారు.

## ఆశా కార్యకర్త కుటుంబానికి అండగా మిత్ర ఫౌండేషన్



ప్రశాంతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు


**కల్వకుర్తి, మార్చి 04 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలకు మిత్ర ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అందించడమే ఏకైక లక్ష్యమని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కుడుముల చంద్రకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని శివాలయం వీధిలో ఎదిరే ప్రశాంతి అనారోగ్యంతో బాధపడుతున్నది. విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు సోమవారం ప్రశాంతి కుటుంబాన్ని పరామర్శించి ఫౌండేషన్ తరుపున రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## అయోధ్య శ్రీరాముడి దర్శనానికి కౌకుంట్ల మండల భక్తులు



**దేవరకద్ర,మార్చి 04 ప్రభాతవార్త:** కౌకుంట్లలో సోమవారం అయోధ్య శ్రీరాముని దర్శనానికి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భక్తులు తరలివెళ్లారు. మండలంలోని కౌకుంట్లతో పాటు ఇస్రంపల్లి, పుట్టపల్లి తదితర గ్రామాలకు చెందినభక్తులు అయోధ్యశ్రీరాముని దర్శనానికి తరలివెళ్లారు. ఈ యాత్రను మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో కౌకుంట్ల గొల్ల అంజనేయులు, నీలిఊషన్న, భగవంతురెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాసులుగౌడ్, బాల్ రాజ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామమందిర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన కేరళ హైస్కూల్ విద్యార్థి



**మక్తల్,మార్చి 04 ప్రభాతవార్త:** మక్తల్ మండల కేంద్రంలో ఉన్న కేరళ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థి రోహిత్ యాదవ్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థిపూసలపాడు టాలెంట్ టెస్టులో మంచి ప్రతిభ కనబర్చాడని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థినిని స్కూల్ యాజమాన్యం మెమెంటోతో సత్కరించింది. స్కూల్ ప్రిన్సిపల్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలీస్ గౌరవం పెంచేలా కృషి చేయాలి

● మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 04 ప్రభాతవార్త:** నాణ్యమైన పోలీసు వ్యవస్థను జిల్లా ప్రజలకు అందించి పోలీసుల గౌరవం మరింత పెంచే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఫిర్యాదుదారులు హాజరై సమస్యలను ఎస్పీకి తెలియజేసి అర్జీలను సమర్పించారు. వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుదారులకు సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని వారితో స్నేహభావంగా మసలుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలను విఘాతం కల్గించే వారిపట్ల కఠినంగా చట్టరిత్యా చర్యలుంటాయని సూచించారు. పోలీసుల సహాయం కావాలనుకున్నా వారు పోలీస్ స్టేషన్‌లోనిర్భయంగా దరఖాస్తుచేసుకోవాలని పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వస్తే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలని అన్నారు.

## ఇంట్లో నగదు చోరీ



**రేవల్లి,మార్చి 4,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా రేవల్లి మండలం పరిధిలోని శానాయిపల్లి గ్రామానికి చెందిన నాగయ్య తండ్రి చంద్రయ్య,వయస్సు 70 సంవత్సరాలు, శానాయిపల్లి గ్రామం రేవల్లి మండలం,అతను మరియు భార్య దేవమ్మ కలిసి బొందలపల్లి గ్రామంలోని తన బంధువుల ఇంటికి నిన్న ఉదయం వెళ్లారు.ఆ తర్వాత సోమవారం రోజు ఉదయం 9:00 గంటలకు ఇంటికి వచ్చి చూడగా తలుపులు తెరిచి తాళం విరగగొట్టి కనిపించింది అనుమానం వచ్చి ఇంటి లోపలికి వెళ్ళి చూస్తే అల్మరి బీరువా తెరిచి ఉన్నది,అల్మరి లోపల వెతుకగా 90,000 రూపాయలు కనిపించలేదు.రేవల్లి రానాలో వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లయ్య పేర్కొన్నారు.

# జలం పాతాళం..





- అడుగంటుతున్న భూగర్భజలాలు
- గతేడాదితో పోల్చితే తగ్గిన నీటినిల్వలు
- ప్రాజెక్టుల్లోనూ డెడ్ స్టోరేజీ
- ఉమ్మడి జిల్లాలో -3శాతం లోటు వర్షపాతం
- వేసవిలో నీటితిప్పలు తప్పవా..

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 04 ప్రభాతవార్త:** భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటుతున్నాయి. గతేడితో పోల్చితే భూగర్భ జలం తగ్గినట్లు అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో వేసవి రాకుండానే నీటి వనరులు తగ్గుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎండాకాలంలో నీటి ఎద్దటి తప్పనట్లే కనిపిస్తున్నది. ఈ ఏడాది వర్షాలు కూడా సక్రమంగా కురియకపోవడంతో జలాలు మరింత తగ్గుతున్నాయి. యాసంగికి ఎక్కువగా బోరు బావులపైనే ఆధారపడుతున్నారు రైతులు. ఇప్పటికే చాలా చోట్ల కుంటలు , చెరువులు, వాగులు ఎండిపోయాయి.

**వర్షపాతం తక్కువే నమోదు :** ఉమ్మడి జిల్లాలో సగటున 643మి.మీ వర్షం కురవాల్సి ఉంటుంది. అయితే 592మి.మీ వర్షపాత నమోదు కావడం గమనార్హం. -3శాతం తక్కువ వర్షపాతం నమోదు కావడంతో కూడా భూగర్భ జలాలు అడుగంటి పోవడానికి మరో కారణంగా చెప్పవచ్చు. అయితే నీటి వినియోగం కూడా క్రమంగా పెరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఎండలు ఇన్పటికే పెరగడంతో కుంటలు కూడా ఎండిపోతున్నాయి.



అడుగంటిన జూరాల

దీంతో సాగునీటికి కూడా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. బోర్లు ఉన్నవారు యాసంగి సాగులో నిమగ్నమయ్యారు. నిరంతరంగా బోరు బావుల వాడకం, దానికితోడు బోరు బావుల వృథా కూడా భూగర్భ జలాలు అడుగంటిపోవడానికి ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. దీంతో ఇటు రైతులే కాదు అటు సామాన్యులు సైతం తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులకు దాపురించాయి.

**ఎలా లెక్కిస్తారంటే..:** 20 మీటర్ బిలో గ్రామ్ లెవల్(ఎంబీజీఎల్) లోతుకు నీల్లు అడుగంటి పోతే ఆ మండలాల్లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నట్లు నిర్ధరిస్తారు. అయితే అక్కడ నీటి ఎద్దడి తప్పదని భావించవచ్చు. అత్యల్పంగా కొత్తకోటలో 14ఎంబీజీఎం నమోదైనట్లు అధికారుల లెక్కల ద్వారా తెలుస్తున్నది. ముఖ్యంగా మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో నీటి మట్టాలు తక్కువగా ఉన్నాయి. అదేక్రమంలో రోజురోజుకు భూగర్భ జలాలు పడిపోతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని చాలా మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొన్నది.

| జిల్లా | మండలం | ఎంబీజీఎల్ |
|---|---|---|
| నాగర్‌కర్నూల్ | అమ్రాబాద్ | 26.0 |
| మహబూబ్‌నగర్ | గండీడ్ | 19.70 |
| జోగులాంబ | ఉండవల్లి | 19.50 |
| నారాయణపేట | ధన్వాడ | 19.55 |



**అడుగంటిన జూరాల :** ఉమ్మడి పాలమూరు వరప్రదాయిని జూరాల ప్రాజెక్టు నీళ్లు లేక వెలవెలబోతున్నది. ప్రాజెక్టులో 9.657టీఎంసీలకుగానే ప్రస్తుతం 2.084 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉన్నాయి. గత యేడాది వర్షాలు సైతం ఆశించిన స్థాయిలో కురువకపోవడంతో జలశయాల్లో నీటిమట్టం భారీ స్థాయిలో పడిపోయాయి. ఎండాకాలం ప్రారంభం కాకముందే ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో ఏం ప్రాజెక్టుల్లో నీరు ఆవిరిగా మారి మరికొంత నీటిమట్టం తగ్గడానికి ఆస్కారం ఏర్పడింది. అయితే తాగునీటి అవసరాలకు కర్ణాటకలోని ఆల్మట్టి నుంచి 15టీఎంసీల నీటి తరలిచేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

# పాలమూరు సీటు గెలవాల్సిందే

- 7న అసెంబ్లీ కోర్ కమిటి భేటీ
- 10న శక్తి కేంద్రాల ఏర్పాటు
- మహబూబ్‌నగర్ అసెంబ్లీ సన్నాహక సమావేశంలో కీలక నిర్ణయాలు
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 04 ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే మహబూబ్‌నగర్ సీటు గెలుపు చాలా ప్రతిష్టాత్మకం అని తప్పక గెలవాల్సిందే అని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మహబూబ్‌నగర్‌లోని బిజెపి కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ బలోపేతంతో పాటు, బూత్ స్థాయిలో పార్టీ పటిష్టం, బూత్ కమిటిలు, శక్తి కేంద్రాల ఏర్పాటు,వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు ఉపయోగపడే అంశాలపై ప్రధానంగా చర్చించారు. నాయకులు, కార్యకర్తల సమన్వయంతో పని చేయాలని, వచ్చే నెల రోజులు మనకు చాలా కీలకమన్నారు. పట్టుదలతో ప్రచార బాధ్యతలను భుజాన వేసుకుని క్షేత్రస్థాయి ప్రతి ఓటర్‌ను కలవాలన్నారు. ప్రతి ఇంటికి ప్రతి కార్యకర్త వెళ్లి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేసిన పనులను వివరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ ప్రభారీ బుడ్డన్న, అసెంబ్లీ ఇంఛార్జి రాజేందర్‌రెడ్డి, బిజెపి కన్వీనర్ అంజయ్య, అసెంబ్లీఎమ్మెల్యే కంటెస్టెడ్‌అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఫుల్ టైమర్ రాజకుమార్, ప్రచార ప్రముఖ్‌తో పాటు పార్టీ ముఖ్య నేతలు, మోర్చాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డికె అరుణ

# గతంలో జీవోలు తప్పా పైసలు తేలే..

- రెండు నెలల్లోనే రోడ్లకు రూ.136కోట్లు తీసుకొచ్చా
- చెరువులు, కుంటలు కబ్జా.. అసైన్డ్ పొలాలు పట్టా..
- ప్రభుత్వ భూములను కాపాడతా..పేదలకు పంచుతా
- జర్నలిస్టుల ఇండ్లు త్వరలోనే పూర్తి చేస్తా
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి4, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హయాంలో బడ్జెట్‌కు మించిన నిధులతో జీవోలు తెచ్చారు తప్పా నిధులు తేలే దని, పదేండ్లలో రోడ్ల నిర్మాణానికి రూ.129కోట్లు తీసుకొస్తే తాను రెండు నెలల్లోనే రూ.136కోట్ల నిధులను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే అని రుధ్‌రెడ్డి తెలిపారు. సోమవారం జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో జర్నలిస్టులో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు తనపై ఆరోపణలు చేయడం కాదని చేతనైతే ఏం పనులు చేశారో చూపించాలన్నారు. తాను ఎన్నికల ముందు చిన్నరేవల్లి నుంచి బాలానగర్ పాదయాత్ర సందర్భంగా ప్రజలు ఇచ్చినహామీ మేరకు డబుల్ రోడునడ కోసం రూ.56కోట్లు మంజూరు చేయించి నట్లు తెలుపుతూ జీవోకాపీని చూయించారు. మిడ్జిల్ - కొత్తపల్లి రోడ్డుకు కూడా నిధులు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. ప్రతి గ్రామానికి రోడ్ల కోసంరూ.6.5కోట్ల నిధులుమంజూరు చేయించామన్నారు. పోలెపల్లిలో 43ఏ ఎకరాల భూదాన్, అసైన్ట్ భూములు లెక్క ఏమయ్యాయో తెలుపాలన్నారు. ప్రభుత్వ భూములను కాపాడే తనదని, ప్రతి ఇంచు భూమిని పేదలకు ఇల్లు లేని వారికి ప్లాట్లు అందజేస్తామన్నారు. జడ్చర్లలో ఇసుక లేదని తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, తానే స్వయంగా అక్రమ ఇసుక వ్యాపారంపై కఠినంగా వ్యవహరిస్తున్నా విషయాన్ని వివరించారు. జడ్చర్ల ప్రజలకు అతి తక్కువధరకే ఇసుక అందించేబాధ్యత తనదన్నారు. గత ప్రభుత్వంలో ఓ బీఆర్ఎస్ యువనేత బాలానగర్‌లో సర్వే నెంబర్ 118లో ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని, ప్లాట్లుగా మార్చారని, కొండల ను తొలచి కాలువ ఏర్పాటు చేశారని, 10ఫీట్ల ఎర్రమట్టిని అక్రమంగా తరలించిన విషయాన్ని మీడియాకు తెలిపారు. ఇదే విషయంలో తాను మైనింగ్, రెవెన్యు అధికారులతో తెలిపి రూ.5కోట్ల ఫైన్ వేయించిన విష యాన్ని వెల్లడించారు. నియోజకవర్గంలో దుందుభీ వాగుపై మరో ఆరు చెక్ డ్యాంలకు రూ.30కోట్ల ప్రతిపాదనలు పంపామన్నారు.గతంలో మున్సిపాలిటీకి వచ్చిన సాంక్షన్ అయిన రూ.25 కోట్ల నిధులు ఏమయ్యా యో బీఆర్ఎస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు.తాను కూడా రాజకీయం చేయాలంటే ఎన్నికలు వచ్చినప్పుడే అన్ని పనులు ఒకే సారి చేయొచ్చని కానీ తనకు ఆ అవసరం లేదన్నారు. అనంతరం జర్నలిస్టుల తో కలిసి జర్నలిస్టులకు కేటాయించిన డబుల్ బెడ్రూం ఇండ్లు, ప్లాట్లను సందర్శించారు. ప్రతిఒక్క జర్నలిస్టుకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. సాధ్యమైనంత త్వరగా నిధులు మంజూరు చేయించి పెండింగ్ బిల్లులు క్లియర్ చేసి ఇండ్లు పూర్తి చేయిస్తామన్నారు.జర్నలిస్టుల కాలనీ వద్దఅన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.మీడియావారు ఒకవర్గం,వ్యక్తులు, పార్టీలు కాకుండా ప్రజా సమస్యలపై పోరాడాలని, ఎక్కడ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురవాలన్నారు.కార్యక్రమంలో జర్నలిస్టులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జర్నలిస్టుల ఇండ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

## బీడీకార్మికుల హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధం కావాలి

**అమరచింత, మార్చి 4,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న బీడీ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలని తెలంగాణ బీడీ అండ్ సిగర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఎండి మహమూద్ డిమాండ్ చేశారు.సోమవారం అమరచింత మండలం కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా బీడీ కార్మికుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,అనేక ఏళ్లుగా బీడీ కార్మికులుగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న బీడీ కార్మికులకు కనీస వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బీడీ కార్మికుల వేతనాల పెంపు కోసం గత రెండేళ్లకు బీడీ ఫ్యాక్టరీ యజమానులు బీడీ కూలి పెంచాల్సిన యజమానుల గడువు పూర్తయిందని బీడీ కూలి పెంపు కోసం బీడీప్యాక్ యజమానులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డిమాండ్ నోటిసు ఇవ్వాలని ఆయన అన్నారు.ఆయన డిమాండ్ చేశారు.బీడీ కార్మికులకు వేతనాలు పెంపుతో పాటు పిఎఫ్,గ్రాడ్యువిటీ వీట్,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని బీడీకార్మికుల హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో సిఐటియునాయకులు వేణుగోపాల్,బుచ్చన్న,ఆర్ఎన్‌రమేష్,వెంకటన్న,అనంతమ్మ,మాణి క్యమ్మ,వసంతమా, సుజాత,స్వర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది రైతు రాజ్యం

మొదటి పేజీ తరువాయి భాగం..

విని పరిశీలించే తత్వం ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డిది అని పేర్కొన్నారు. ముదిరాజ్‌లను బీసీ-డి నుంచి బీసీ-ఏ కు మార్చాలని మొదటి సారి ఎమ్మెల్యే అయ్యాక అసెంబ్లీలో తాను ప్రసంగించారని తెలిపారు. ముదిరాజ్ బిడ్డ అయిన వాకిటి శ్రీహరిని ఎమ్మెల్యేగా చేసుకున్నామన్నారు. కాంగ్రెస్ ముదిరాజ్‌లకు అండగా ఉంటుందన్నారు. గొర్రెల కోసం డీడీలు తీసుకొని గొర్రెలను ఇవ్వలేదని కేసీఆర్ మోసం చేశారని కేసీఆర్‌కు తాము ఓటేయని యాదవ సోదరులు చెబుతున్నారని చెప్పారు. బీజేపీ రూ.1200అమ్మే సిలిండర్లను కాంగ్రెస్ రూ.500కే ఇస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు సిలిండర్ కేవలం రూ.400 ఉండేదని, బీజేపీ అధికారంలో వచ్చాక రూ.1200 అయిందన్నారు. తనను తెలిపిస్తే ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి తాను కలిసి జోడెద్దుల్లా పని చేస్తామన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చాని హామీ మేరకు తప్పక చేస్తామన్నారు. సోనియా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఏదైనా హామీ ఇస్తే శిలాశాసనమే అన్నారు.

**మాట ఇస్తే నిలబెట్టుకుంటాం : ఎమ్మెల్యే యెన్నం**

మాట ఇస్తే నిలబెట్టుకుంటాం అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వేపూర్‌ను మండలం చేసే విషయమై రెవెన్యు శాఖ మంత్రికి ఫైల్ అందజేశామన్నారు. మాట ప్రకారం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. మూడు నెలలల్లోనే 35వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద రూ.10లక్షల ఉచిత వైద్య సదుపాయం, 200యూనిట్ల ఉచిత విద్యుత్‌ఇప్పటికే అమలు చేశామని,రైతులకు రనూ.2లక్షల రుణమాఫీ కూడా వందశాతం అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్రూం పేరుతో మోసపోయామని, కానీ కాంగ్రెస్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసుకుంటుందన్నారు. అందుకే నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లకు అనుమతిచ్చిందన్నానరు. త్వరలోనే అర్హులకు పింఛన్ అమలు చేస్తామన్నారు. వంశీచంద్‌రెడ్డిని ఎంపీగా గెలిపించి సీఎం రేవంత్‌రెడ్డికి గిఫ్ట్‌గా ఇద్దామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎన్పీ వెంకటేశ్, మారేపల్లి సురేందర్‌రెడ్డి, ఎం కృష్ణయ్య, వెంటకయ్య, నవనీత, యాదిరెడ్డి, పాల్గొన్నారు.



మన్యంకొండలో పూజలు చేస్తున్న చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం



ప్రజలకు అభివాదం చేస్తున్న వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం

